

బీఆర్ఎస్‌లో చేరిన చెన్నూర్ నియోజకవర్గ నాయకులతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్

# కేటీఆర్ సమక్షంలో చేరికలు..

చెన్నూర్, నవంబర్ 15 : చెన్నూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు బుధవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేరారు. చెన్నూర్ నియోజకవర్గ అభ్యర్థి, ప్రభుత్వ విప్ బాల్క సుమన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ వెళ్లిన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అందుగుల శ్రీనివాస్, సీనియర్ నాయకుడు జాడి ఏసయ్య, మందమర్రి పట్టణ అధ్యక్షుడు సప్పిడి నరేశ్, నాయకులు కోల శ్రీనివాస్, రజనీకాంత్, వెంటకటాచారి, జనసేన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సిద్ధ బీఆర్ఎస్ గూటికి చేరారు. తెలంగాణ భవన్‌లో బుధవారం మంత్రి కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన అందుగుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. పూటకో పార్టీ మార్చే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వివేక్ వెంకటస్వామి వల్ల బీజేపీలో తమకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని సంబ్బండ వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని పేర్కొన్నారు. అందుకే బీఆర్ఎస్‌లో చేరినట్లు స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్ గెలుపు కోసం కృషి చేసి, అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని వారు తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452


గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

## వివేక్, అతని కుటుంబ సభ్యుల
# కంపెనీలపై నిఘా పెట్టాలి

- వారి సంస్థల నుంచి వ్యాపారులకు నగదు బదిలీ చేస్తున్నరు
- చెన్నూర్‌లో ఎన్నికల కోసం విచ్చలవిడిగా ఖర్చు పెడుతున్నరు
- నేతలను అడ్డంగా కొనుగోలు చేస్తున్నరు
- రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్‌రాజ్‌కు విప్ బాల్క సుమన్ ఫిర్యాదు



BALKA SUMAN

Date: 15th November, 2023

To,
The Hon'ble Chief Electoral Officer
Telangana State
BRKR Bhavan,
Adarsh Nagar, Hyderabad

Respected Sir,

Sub:- Suspicious movement of large quantity of money from Hyderabad to Ramagundam – Reg –

We have reliable information that, an amount of Rs. 8,00,00,000/- (Rupees Eight Crore Only) has been transferred from Basheerbagh Branch. The account details are mentioned below:

| Sl. No. | IFSC Code | BANK & BRANCH | ACCOUNT NUMBER |
|---|---|---|---|
| 1 | [illegible] | IDBI Ltd. Basheerbagh | [illegible] |

The company which has received this amount appears to be non-functional company (suit case company). The account where this amount is transferred from is M/s. VISAKA INDUSTRIES PVT. LTD. Sri. Gaddam Vivekananda is the founder and chairman of this company.

Sri. Gaddam Vivekananda is none other than the Indian National Congress candidate contesting the reserved Assembly Constituency 02-Chennur (SC) on the B-Form of Indian National Congress party.

The money which was received in an account is located at Ramagundam, the account is in the name of M/s. Vigilance Securities Pvt. Ltd. This company appears that, there are no transactions so far.



We have very strong suspicions that this huge amount of Rs. 8,00,00,000/- (Rupees Eight Crore Only) is sent to the company at behest of Sri. Gaddam Vivekananda to be converted into cash at Ramagundam or divert this amount to very small entities and get it converted into cash for the purpose of distributing to the Voters. Further this amount may also be sent to various small accounts only to be distributed to voters of Chennur Constituency. All this activity by Sri. Gaddam Vivekananda is nothing but amounting to corrupt practice in violation of Representation of Peoples Act, 1951 and as well as under the provisions of Model Code of Conduct etc.

Therefore, we request your goodselves to act immediately and take appropriate action to prevent money converted and distributed among Voters. Further I request you to order an investigation by Income Tax Department and as well as Enforcement Directorate under Money Laundering Act immediately to conduct investigation as to the legality or illegality of flow of these funds for clandestine purpose.

BALKA SUMAN
Member of Legislative Assembly
02- Chennur (SC) Assembly Constituency

Copy to:
1. The Branch Manager, IDBI Bank.
2. The Chief Commissioner, Income Tax Department
3. The Deputy Director, Enforcement Department, Under Money Laundering Act

చెన్నూర్ అభ్యర్థి బాల్క సుమన్ అందించిన ఫిర్యాదు పత్రం

చెన్నూర్, నవంబర్ 15 : చెన్నూర్ కాంగ్రెస్ అభ్యర్థి వివేక్ వెంకటస్వామి, ఆయన కుటుంబ సభ్యుల కంపెనీలు, బంధువుల బ్యాంక్ ఖాతాలపై ఎన్నికల సంఘం నిఘా పెట్టాలని చెన్నూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాల్క సుమన్ కోరారు. ఈ మేరకు హైదరాబాద్‌లో బుధవారం రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్‌రాజ్‌ను కలసి, పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివేక్ వెంకటస్వామి కంపెనీ నుంచి ఒక సూట్ కేసు కంపెనీకి సోమవారం రూ.8 కోట్లు బదిలీ చేశారని ఆయన ఆరోపించారు. ఈ కంపెనీలో ఇద్దరు డైరెక్టర్లు వివేక్ వెంకటస్వామి కంపెనీ ఉద్యోగులేనని ఆయన తెలిపారు. ఆ కంపెనీ రామగుండంలోని వివేక్ ఇంటి చిరునామాపైనే ఉన్నదని వివరించారు. ఈ విధంగా అక్రమంగా డబ్బును తరలించి ఎన్నికల్లో విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. ఈ సెల్ కంపెనీ బ్యాంక్ ఖాతాలను వెంటనే ఫ్రీజ్ చేయాలని ఆయన కోరారు. ఈ విషయమై ఈడీ, ఆదాయపు పన్ను శాఖలకు కూడా పిర్యాదు చేస్తామని ఆయన తెలిపారు. అలాగే ఎన్నికల వ్యయ పరిశీలకుడికి కూడా పిర్యాదు చేస్తామని బాల్క సుమన్ వెల్లడించారు. వివేక్, అతని కుటుంబ సభ్యులు కంపెనీలు, అతని బంధువుల బ్యాంక్ ఖాతాలపై నిఘా పెట్టాలన్నారు. ఇలా వివేక్ కంపెనీల నుంచి స్థానిక వ్యాపారులకు డబ్బులు పంపుతున్నారని, వాటిని ఇక్కడ నగదుగా మార్చుకుంటున్నారని ఆరోపించారు. వివేక్ అక్రమాల్లో పాలుపంచు కోవద్దని స్థానిక వ్యాపారులను కోరారు. ఇలా డబ్బు అహంకారంతో వివేక్ నేతలను వేలం పాటల్లో కొనుగోలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. అంగీలు మార్చినంత ఈజీగా పార్టీలు మార్చే వ్యక్తులకు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని నియోజకవర్గ ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఇలాంటి నమ్మక ద్రోహి, మోసకారి వల్ల బీజేపీ కనీసం తమ ఎన్నికల మ్యానిఫెస్టో కూడా ప్రకటించ లేకపోయిందని విమర్శించారు. 'వారు ఆరోపించినట్టు నేను కోట్లు సంపాధించి ఉంటే తనలాగే వ్యాపార సామ్రాజ్యాన్ని ఏర్పర్చుకునే వాడిని కాదా..? అని ఆయన ప్రశ్నించారు. డబ్బు, సూటు కేసులతో నేతలను నియోజకవర్గంలో నేతలను కొనుగోలు చేసి ఓటర్లను ప్రభావితం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. ధన రాజకీయాలు చేసే వివేక్ లాంటి వ్యక్తులు ప్రజాస్వామ్యానికి పట్టిన పీడ అని విమర్శించారు. ఇలాంటి వాళ్లకు తెలంగాణ సమాజం తగిన బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. ప్రస్తుతం చెన్నూర్ నియోజకవర్గంలో ఎన్నికలు.. వేల కోట్ల ఆస్తులు ఉన్న వ్యక్తికి, వేల కోట్ల నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తున్న వ్యక్తికి మధ్యేనని అన్నారు. అభివృద్ధిపై మాట్లాడే దమ్ము లేక వివేక్ తనపై అనవసర విమర్శలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఆయనకు సంబంధించిన వీ6, వెలుగు పేపర్ ప్రతినిధులు కూడా ఇక్కడే పని చేస్తున్నారని విమర్శించారు. వివేక్ కుటుంబం హయాంలో, మా హయాంలో చెన్నూర్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధికి సిద్ధమా..? అంటూ సవాల్ విసిరారు. వివేక్‌కు సంస్కారం లేదని, అలా మేము వ్యవహరించలేమని అన్నారు. అందుకే పూర్తి అధారాలతో రాష్ట్ర ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు.



బులాయ్ ప్రతిమతో యువతులు, మహిళలు

# వైభవంగా బులాయ్ వేడుకలు


- ఆడిపాడిన యువతులు
- మూడ్రోజులపాటు జరిగిన ఉత్సవాలు
- బుధవారంతో ముగింపు

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, నవంబర్ 15 : దీపావళిని పురస్కరించుకొని ఆసిఫాబాద్ మండలం రాజుర గ్రామంలో బులాయ్ వేడుకలు అంగరంగ వైభవంగా సాగాయి. దీపావళి పండుగ మొదటి రోజు ప్రారంభమై, మూడ్రోజులపాటు ఘనంగా నిర్వహించారు. బుధవారంతో ముగియగా, బులాయ్, బొండోబా మట్టి ప్రతిమలను పెద్ద వాగులో నిమజ్జనం చేశారు. మొదటి రోజు మట్టితో బులాయ్, బొండోబా ప్రతిమలను తయారు చేసి, మూడ్రోజుల పాటు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆఖరి రోజున ప్రతిమలను మధ్యలో ఉంచి యువతులు ఆడిపాడారు. ఇలా చేయడం ఏండ్లుగా ఆనవాయితీగా వస్తున్నదని అని గ్రామస్తులు తెలిపారు.

# ఉపాధ్యాయుల పనితీరును పరిశీలించాలి

- రీజినల్ జాయింట్ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి
- ఆసిఫాబాద్ జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో సమావేశం

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, నవంబర్ 15 : పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ప్రతీ ఉపాధ్యాయుడి పనితీరును పరిశీలించాలని రీజినల్ జాయింట్ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రధానోపాధ్యాయుల సమావేశానికి హాజరై, మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన లక్ష్య, ఉన్నతి, ఫేస్ రికగ్నేషన్ సిస్టం కార్యక్రమాలను అన్ని పాఠశాలల్లో వంద శాతం అమలు చేయాలని సూచించారు. ఈ నెల నుంచి పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, సిలబస్ పూర్తి కాని వారు డిసెంబర్ లోగా పూర్తి చేయాలన్నారు. డీఈవో పార్శి అశోక్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ అల్పాహార పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. సమగ్ర శిక్షా ప్లానింగ్ కో-ఆర్డినేటర్ శుభాష్, ఇంక్లూజీవ్ ఎడ్యుకేషన్ కో ఆర్డినేటర్ మధూకర్, క్వాలిటీ కో-ఆర్డినేటర్ శ్రీనివాస్, జెండర్ సెన్సిటివ్ కో-ఆర్డినేటర్ అబిదాలి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రీజినల్ జాయింట్ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి



విద్యార్థి అడే కార్తీక్‌ను అభినందిస్తున్న ఊటూరి శ్రీనాథ్

# జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, నవంబర్ 15 : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థి అడే కార్తీక్ జాతీయస్థాయి అండర్-19 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఊటూరి శ్రీనాథ్ తెలిపారు. సిద్దిపేట జిల్లాలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో శ్రీనాథ్ ప్రతిభ చూపినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం కళాశాలలో అధ్యాపకులతో కలిసి విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ చూపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీడీ సట్ల శంకర్, పీఈటీ కోట యాదగిరి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి బీ బాపురావు, వైస్ ప్రిన్సిపాల్ ఉపేందర్, వాలీబాల్ అకాడమీ కోచ్ శివ, అధ్యాపకులు కొసరి మహేశ్, అట్టే కవిత, నరసింహాచారి తదితరులు పాల్గొన్నారు.